మోదకొండమ్మ జాతరలో ప్రత్యేక వైద్య శిబిరాలు

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : పాడేరు మోదకొండమ్మ జాతర పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక వైద్య శిబిరాన్ని జాతరలు ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి హాజరైన నూట 219 మంది రోగులకు దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, జాతరలో ప్రజలు ప్రత్యేక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. జాతరలో విక్రయించే నిలువ ఆహారాన్ని, నిలవ పానీయాలను స్వీకరించరాదని ఆమె తెలిపారు. దీనివల్ల ఉదర సంబంధమైన రోగాలు వ్యాప్తి చెందుతాయని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఎపెడమిక్ సీజన్ కావడంతో ప్రజలందరూ అపరమ్మత్తంగా ఉండాలని వ్యాధులు ప్రబలును వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వద్దకు వెళ్లి మెరుగని చికిత్స పొందాలి అన్నారు. గర్భిణుల అందరూ ఆసుపత్రి పొందాలని ఆమె తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆమె తెలిపారు. జాతరలో నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

జెర్రెల కొత్తూరు గ్రామంలో హెల్త్ క్యాంప్

విశాలాంధ్ర- జీకే వీధి : ఏజెన్సీలో వర్షాలు మొదలు కావడంతో జర్రెల కొత్తూరు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలడం వలన రోగులు ఎక్కువగా ఉన్నారని జెర్రెల ఆసుపత్రికి వెళ్లి తెలియజేయడం జరిగిందని జనసేనపార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోత్తూరు విష్ణుమూర్తి ముర్ల సంతోష్ తెలిపారు. వెంటనే జర్రెల ఆసుపత్రి డాక్టర్స్ బృందం ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 60 మంది రోగులకు రక్త పరీక్షలు చెకప్ లు చేసి రోగులకు మందులు ఇవ్వడం జరిగిందని డాక్టర్ మణిదీప్ చెప్పారు. వర్షాకాలం కావడంతో ఊట గెడ్డల నీరు, కలుషితమైన నీరు త్రాగ కూడదని ప్రతి ఒక్కరు ఇంటిలో దోమతెరలు ఉపయోగించు కోవాలని ఇంటి పరిసరాల ప్రాంతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సోమ సుందర్ ఎల్ టీ మూర్తి ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ ప్రమాణ స్వీకారం సందర్భంగా సంబరాలు

విశాలాంధ్ర- జీకే విధి: భారత ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేస్తున్న మండలంలో కూటమి శ్రేణులు సంబరాలు జరిపాయి. జీ కే వీధి స్థానిక బీజేపీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భారత దేశ చరిత్ర తిరగ రాయబడిందన్నారు. వరుసగా మూడో సారి ప్రధానమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయుచున్న నరేంద్ర మోడీకి మండల బీజేపీ టీడీపీ జనసేన నాయకులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అతిపెద్ద పార్టీ ఎన్డీయే కూటమి లీడర్‌గా మోడీ దేశాన్ని సస్యశ్యామలంగా ముందుకు నడపడంలో తిరుగులేని శక్తిగా రూపొందిందని, దానిపలితమే కూటమి విజయ దుందుభి దేశం అంతా మ్రోగుతుందని అన్నారు. దేశంలో మోడీ.ప్రభంజనం రాష్ట్రంలో చంద్రబాబు పవన్ ప్రభంజనం ప్రజల మేలు కోరుకుంటుందన్నారు. 12 తారీఖున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మంత్రులు ఎంఎల్ఏగా ప్రమాణ స్వీకారం చేయనున్న బీజేపీ టీడీపీ జనసేన ప్రజాప్రతినిధులకు గూడెం కొత్త వీధి బీజేపీ ఎంపీటీసీ రిమాల రాజేశ్వరి. జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి, టీడీపీ నాయకులు ముక్కలి మహేష్, కళ్యాణి శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.

గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని మన్యం రహదారులు

రాళ్లు, గుంతలతో ప్రయాణం నరకం... వర్షాలతో మరింత అధ్వాన్నం మారిన ప్రభుత్వమైన మన్యప్రాంత రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-చింతపల్లి : వైకాపా ప్రభుత్వంలో రహదారులకు రక్షణ కరువైంది. గడచిన ఐదేళు అభివృద్ధిపై దృష్టి సారించని వైకాపా ప్రభుత్వం వలన రాళ్లు తేలిన, గుంతల మయమైన రహదారులతో వాహనదారులు, ప్రయాణికులు, పాదాచారులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారు. చిన్నపాటి వర్షం కురిసినా మోకాలి లోతు గుంతలలో చేరిన వరుసపు నీటితో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. మండలంలోని కడశిల్ప గ్రామ సమీప వంతెనకు రక్షణ గోడ లేకపోవడంతో గతంలో బొలెరో వాహనం బోల్తా పడి పదిమంది మృత్యువాత పడిన విషయం పాఠకులకు తెలిసిందే. నాడు వంతెనకు రక్షణ గోడలు నిర్మించడంతోపాటు రహదారిని అభివృద్ధి చేస్తామని చెప్పిన నాటి పాలకులు అధికారులు ఆ తరువాత ఆ ఊసే మరిచారు. ప్రస్తుతం వంతెనకు రక్షణ గోడలు నిర్మాణం చేపట్టలేదు సరి కదా, వంతెనకు అటూ ఇటూ అధ్వానంగా ఉన్న రహదారులను సైతం అభివృద్ధి పరచలేదు. దీంతో అదే మార్గం గుండా ప్రయాణించే అనేక గ్రామాల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న కొత్తపాలెం, కడశిల్ప గ్రామాల మధ్య రహదారి ప్రమాదకరంగా తయారైంది. ఈ రహదారి మార్గం గుండా ప్రయాణం చేయాలంటే ప్రత్యక్ష నరకం కనిపిస్తోందని ఈ ప్రాంత వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేలికపాటి వర్షం కురిసినా గుంతలమైన రహదారి చెరువులను తలపిస్తున్నాయని అంటున్నారు. ఎంత జాగ్రత్తగా వాహనం నడిపినా గుంతలలో పడితే ఆస్పత్రి పాలవడం ఖాయమని ఆందోళన చెందుతున్నారు. రహదారి ఎక్కడుందో, గుంతలు ఎక్కడున్నాయో తెలియక ప్రమాదాల బారిన పడుతున్నా మని పలువురు వాపోతున్నారు. గడచిన ఐదేళ్లలో పాలకులు, అధికారులు పట్టిం చుకున్న పాపానలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రహధారిలో ఏర్పడ్డ గుంతల కారణంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, కనీసం గుప్పెడు మట్టి కూడా వెయ్యకపోవడంతో ద్విచక్ర వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారనీ, వర్షాలు కురిసినప్పుడు, రాత్రి సమయాలలో ప్రయాణం ప్రమాదభరితమేనని, ఆటో ప్రయాణాలు భారంగా మారాయనీ, రహదారుల దెబ్బకు ఆటోవాలాలు చార్జీలు పెంచేస్తున్నారని, చిన్న కొత్తపాలెం, కడశిల్ప గ్రామాల వద్ద రహదారి గుంతల మయంగా మారడంతో ప్రయాణం నరక ప్రాయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా మారిన ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

గ్రామస్తులంతా కదిలారు... రహదారి నిర్మాణానికి శ్రమించారు

ఉపాధి హామీ పనులతో పొలాలు, గరువులకు వెళ్లేందుకు రహదారిని ఏర్పాటు చేసుకున్న కడ శిల్ప గ్రామస్తులు

విశాలాంధ్ర-చింతపల్లి : గ్రామస్తులంతా కదిలారు.. రహదారి నిర్మాణానికి శ్రమించారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కొత్తపాలెం పంచాయతీ కడశిల్ప గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా కల శిల్ప గ్రామస్తులంతా, తమ గ్రామం నుండి వ్యవసాయ పొలాలు, గరువులకు, కొండకు వెళ్లేందుకు రహదారిని ఏర్పాటు చేసుకోవాలని తలచారు. అదే క్రమంలో చిన్న రహదారి మార్గం గుండా ముల్లు మెట్ట, మర్రిపాలెం దేవరపల్లి గ్రామాలకు కాలినడకన వెళ్లే రహదారిని విస్తరించు కోవాలని సంకల్పించారు. ప్రభుత్వాలు, అధికారులు తమ సమస్య పరిష్కారానికి కృషి చేయకపోవడంతో గ్రామస్తులే ఏకమై రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని భావించారు. సార్వత్రిక ఎన్నికలు ముగియడంతో ప్రారంభమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం కావడంతో గ్రామం నుండి కొండ చివరి వరకు మట్టి రహదారి ఏర్పాటుకు గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా పనులలో పాల్గొని శ్రమించడంతో ఎట్టకేలకు వారి యొక్క రహదారి సమస్య తాత్కాలికంగా పరిష్కారానికి నోచుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూసే కంటే ఈ విధంగా ప్రతి గ్రామం ఉపాధి హామీ పనుల ద్వారా ఆ గ్రామానికి కావలసిన కొన్ని పనులనైనా స్వచ్ఛందంగా నడుము బిగించి చేసుకుంటే చాలావరకు మన్య ప్రాంతంలోని గిరి గ్రామాలు కొంతమేరకైనా అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కడ శిల్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

మన్యంలో విజృంభిస్తున్న జ్వరాలు

విశాలాంధ్ర-హుకుంపేట: తొలకరి ఆరంభంలోనే మన్యంలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. మండలంలోని మారుమూల గ్రామాల గిరిజనులు జ్వరాలతో బాధప డుతున్నారు. దీంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బారులు తీరుతున్నారు. గ్రామాల్లో వైద్యాధికా రులు శిబిరాలను ఏర్పాటు చేయక పోవడంతో జ్వరాలు విస్తృతంగా ప్రబలు తున్నాయని పలువురు వాపోతున్నారు. చికిత్స కోసం దూర గ్రామాల నుండి ప్రయాణించి ఆరోగ్య కేంద్రానికి చేరితే అక్కడ వైద్యులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తు న్నారు. దీంతో ఆర్ఎంపీల వద్ద వేలాది రూపాయలు విచించి వైద్యసేవలు పొందాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. గ్రామాల్లోకి వచ్చే ఏఎన్ఎంలు అందిస్తున్న మందులు వాడుతున్నా జ్వరాలు తగ్గుముఖం పట్టడం లేద ని అంటున్నారు. ఈ నేపథ్యంలో పలు వురు మృత్యువాత పడుతు న్నారని ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. గత నెల రోజుల వ్యవధిలో మండల కేంద్రంలో నే నలుగురు జ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోయరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పనితీరు సరిగా లేదని గతంలో డిఎంఎన్ డిహెచ్ఓకు పలువురు రోగులు, ప్రజాసంఘాల నాయకులు, స్థానిక నాయకులు, ఫిర్యాదు చేసినా పట్టిం చుకో వడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారు లు స్పందించి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సరిగా పనిచేయని వైద్యాధికారులపై చర్యలు చేపట్టాలని స్థానిక రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు కోరుతున్నారు.

చెట్టు నుంచి జారిపడి విద్యార్థికి గాయాలు

దారకొండ పిహెచ్‌లో ప్రాథమిక చికిత్స లిచింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర- సీలేరు : గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయితీ వర్తండపాడు గ్రామంలో ఓ విద్యార్థి చెట్టు నుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. వర్తండపాడు గ్రామానికి చెందిన కిల్లో బబిలోనియా కుమారుడు రవి(12) వేసవి సెలవులకు గృహానికి వచ్చాడు. ప్రతిరోజు ఆడుకోవడానికి విద్యార్థులతో కలిసి గృహ నుంచి బయటికి వెళుతున్నాడు. శనివారం మధ్యాహ్నం పండ్లు కోసేందుకు ఈత చెట్టు ఎక్కాడు. పండ్లు సేకరిస్తుండగా అదుపుతప్పి చెట్టు నుంచి జారిపడ్డాడు. దీంతో విద్యార్థి ఎడమ కాలు పై భాగం విరిగిపోయింది. కుటుంబ సభ్యులు దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని రావడంతో వైద్యాధికారి డీకే హిమబిందు ప్రాథమిక చికిత్స అందించి చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారనేది తల్లిదండ్రులు పర్యవేక్షిస్తుండాలని, చెట్లు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో సుమారు పదిమంది విద్యార్థులు ప్రమాదాలకు గురై ఆసుపత్రికి వచ్చారని ఆమె తెలిపారు.

మండలంలో భారీ వర్షం

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలోని ఆదివారం మధ్యాహ్నం 2గంటల నుండి 4 గంటల వరకు భారీ వర్షం కురిసింది. ఈ వర్షం వలన మండల కేంద్రంలో డ్రైనేజీలు అస్తవ్యవస్థగా ఉండటంతో వర్షం వలన రోడ్డుపైన వరద నీరు ఉద్రిక్తంగా ప్రవహి స్తుంది మెయిన్ రోడ్డు సమీపంలోని చిరు వ్యాపారులు దుఖణాలు పూర్తి తడిచి చిత్తడిగా మరాయి. ఊరు చెత్త చెదరం సైతం రోడ్డుపైన కుప్ప వేసింది గత ప్రభుత్వం పంచాయితి నిధులు మళ్ళించటంతో కనిసం పంచాయితిలో డ్రైనేజీలు కూడాను అభివృద్ధి చేయలేక పోవటంతోనే వర్షలు కురిస్తే రోడ్డుపైనే ఊరుచెత్తచె దరం నిలువ అవుతుందని స్థానికులు, వార్తక సంఘలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలు ఉంటే వర్షం నీరు తమ గ్రామ పోలాలకు గెడ్డలకు చెరవలసిందని స్థానికులు చెప్తున్నారు. ఈ వర్షం ఉరుములు మెరుపులతో బారీగా కురవటంతో మండల ప్రజలు భయందోళన చెందారు. మండల కేంద్రనికు వచ్చిన ప్రజలు తమ గ్రామలకు వెళ్ళుటకు అనుకోన సమయనికి తమ గ్రామలకు పోవటం ఇబ్బందులు పడ్డారు.

ఉత్తరాంధ్ర నుండి మూడో క్యాబినెట్ మంత్రిగా రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం : కేంద్ర క్యాబినెట్‌లో ఉత్తరాంధ్ర నుంచి మూడో క్యాబినెట్ మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆదివారం ప్రదానమంత్రి మోడీ ఆధ్వర్యంలో ఎన్‌డిఏ ప్రభుత్వంలో ప్రమాణస్వీకారం చేశారు. రామ్మోహన్ నాయుడు తండ్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు 1996లో యుపిఏ ప్రభుత్వంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఆయన కూడా దేశస్థాయిలో మంచిపేరును తెచ్చి పెట్టారు. 2014లో ఎన్‌డిఏ ప్రభుత్వంలో విజయనగరం ఎంపీ పూసపాటి అశోక్ గజపతిరాజు కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రిగా చేపట్టిన తర్వాత ఆయన కూడా దేశవ్యాప్తంగా మంచి పేరును సాధించిపెట్టారు. నేడు కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రామ్మోహన్‌నాయుడు గత పదేళ్లుగా పార్లమెంటులో ఉత్తమ ఎంపీగా అందరిచే ప్రశంసలు అందుకున్న సంగతి తెలిసిందే. తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషలలో రామ్మోహన్‌నాయుడు మంచి ప్రావీణ్యత ఉండడంతో పాటు అనర్గళముగా ఏఅంశాన్ని అయినా చక్కగా మాట్లాడే ప్రతిభ కలిగిన వ్యక్తిగా పేరుంది. కేంద్రంలోను, రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం నేడుఉండడంతో రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్రప్రజలంతా ఆశిస్తున్నారు. ఉత్తరాంధ్రలో కీలకమైన స్టీల్‌ప్లాంట్, రైల్వే జోన్ తదితర అంశాలపై కూడా ఆయన కేంద్ర మంత్రిగా కీలక పాత్ర పోషిస్తారని ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు. కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రామ్మోహన్‌నాయుడుకు ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున అభినందనలు తెలిపారు. ఆయన తండ్రి ఎర్రం నాయుడుకు దీటుగా పని చేస్తారని, ఆయన తరహాలో ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలని, చేస్తారని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు.

చంద్రబాబు మంత్రివర్గంలో సంధ్యారాణికి అవకాశం..?

విశాలాంధ్ర-పాచిపెంట : ఈనెల 12న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిం దే. అయితే చంద్రబాబు నాయుడు సమకూర్చే మంత్రివర్గంలో సాలూరు నియోజకవర్గం కోట కింద కూటమి ఎమ్మెల్యే ఆయిన సంధ్యారాణికి చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో చోటు తప్పక లభిస్తుందని ఈ ప్రాంతంలో కూటమి అభ్యర్థుల నుండి వినిపిస్తుంది. సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకురాలు ఎస్టి వర్గానికి చెందిన సంధ్యారాణికి మహిళల కు కేటాయించిన కోట కిందనైనా మంత్రి పదవి లభిస్తుందని ఆశవాహులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు . కాగా అటు నందమూరి కుటుంబంలో ఇటు నారావారి కుటుంబముతో మంచి పరిచయాలు ఉండడం ఆమెకు కలిసి వచ్చే అంశంగా పరిశీలకులు భావిస్తున్నారు ఈ మేరకు సంధ్యారాణి చంద్రబాబు పిలుపుమేరకు విజయవాడ బయలుదేరి వెళ్లినట్లు పార్టీ వర్గాల నుండి వినిపిస్తుంది మాజీ డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు పీడిక రాజన్న దొరపై 13733 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన సంధ్యారానికి చంద్రబాబు మంత్రివర్గంలో చోటు లభిస్తుందని కూటమి నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు సంధ్యారాణికి మంత్రి పదవి ఇస్తే సాలూరు నియోజకవర్గానికి రెండోసారి మంత్రి పదవి దక్కినట్లు అవుతుందని విశ్లేషకులు నుండి అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

ప్రధాని మోడీకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-బెలగాం : విశాఖపట్నానికి చెందిన భాజపా నాయకురాలు, సామాజిక, రాజకీయ విశ్లేషకురాలు డా. ఊహ మహంతి నేడు భారత ప్రధానిగా మూడవ సారి ప్రమాణం స్వీకారం చేస్తున్న నరేంద్ర మోడీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం బలమైన ఆర్థిక వ్యవస్థ, సుస్థిర భద్రత, మరియు అంతర్జాతీయంగా మరింత సమర్థవంతమైన ప్రతిష్టను సాధించిందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రగతిశీల కార్యక్రమాలు, సంస్కరణలు, స్వయం సమృద్ధి లక్ష్యాలతో దేశాన్ని ముందుకు నడిపించారని, ఆ నాయకత్వం మరింతగా బలపడాలని ఆకాంక్షించారు. మా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ప్రధాని ప్రణాళికలకు, విధానాలకు మద్దతు అందించాలని అభిలషించారు. రాక్షస పాలన నుండి విముక్తి పొందిన మా రాష్ట్రం, సుస్థిర అభివృద్ధి కోసం కేంద్రం నుండి మద్దతు ఆశిస్తున్నదని డా. ఊహ అన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకాలు, మిషన్లు, వివిధ సామాజిక, ఆర్థిక రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహాయపడతాయని అభిప్రాయపడ్డారు. మోడీ శక్తివంతమైన నాయకత్వం కింద దేశమంతా సుసంపన్నతతోపాటు సామరస్యాన్ని కూడా సాధించగలుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

44 ఏండ్ల తరువాత కలుసుకున్న 1980 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు.. గురువులను ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-సాలూరు రూరల్ : సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో(పాఠశాల) 1980వ సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగింది.44 ఏళ్ల కిందట చదువుకున్న వారంతా తమ కుటుంబాలతో కలసి సుమారు 170 మంది ఒకచోట చేరి సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు చెప్పి ప్రయోజకులు చేసిన నాటి గురువులు అయిన శ్రీరామమూర్తి, గోపాలరావు, వైకుంతం గాంధీ,వెంకి.జార్జ్ ఎబినేజర్,సత్యనారాయణ, మృత్యుంజయరావు లతో పాటు సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ధనంజయరావు లను పూర్వ విద్యార్థులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం 44 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకున్నారు.తమ విద్య, వైవాహిక,ఉద్యోగ జీవిత విశేషాల కోసం ఒకరికొకరు చెప్పుకుంటూ ఆనందంగా గడిపారు.ఆత్మీయ సమ్మేళనం పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ, ఒడిషా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో పాటు కెనడా మెదలగు దేశాలలో స్థిరపడినవారు హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆనందంగా ఉందన్నారు. వివిధ రంగాలలో ఉన్నతంగా స్థిరపడిన వారందరినీ చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టిన పాఠశాలలను,గురువులను మరిచిపోకుండా సత్కరించడం సంతోషదాయకమన్నారు. ఆర్గనైజర్స్‌గా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉప్పాడ రవిప్రకాష్ ఎసిబి ఎస్పీ, విశాఖపట్నం, సయ్యద్ అన్వర్ పాషా(కెనడా), బాలి విశ్వేశ్వరరావు, గర్భాపు నాగేశ్వరరావు, మాధవలను తోటి విద్యార్థులు అభినందించారు.

పార్వతీపురంలో యూనియన్ బ్యాంకు శాఖ ప్రారంభం

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను శ్రీకాకుళం రీజనల్ మేనేజర్ ఎం.వెంకట తిలక్ ప్రారంభించారు. పార్వతీపురం మెయిన్ రోడ్లో ఎస్బిఐ బ్యాంక్ పక్కన నూతనంగా యూనియన్ బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈశాఖ మొత్తము బిజినెస్ 235 కోట్లని తెలిపారు. యూనియన్ బ్యాంకులో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉండి ఖాతాదారులు అభివృద్దే మా బ్రాంచ్ అభివృద్ధన్నారు. ఎటువంటి గ్యారంటీ లేకుండా 40 లక్షల రూపాయలు వరకు ఎడక్షన్ లోన్ ఇస్తున్న ఏకైక బ్రాంచ్ మా యూనియన్ బ్యాంక్ అని అన్నారు. దేశ స్థాయిలో యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సేవలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం బ్రాంచ్ మేనేజర్ పి.రామకృష్ణ, పలువురు అభ్యర్థులు బ్యాంకు మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బెలగాం : గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పార్వతీపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామ సమీపం విశ్వమాంబపురం గ్రామం రోడ్డు జనహిత పాఠశాల వద్ద రైలు పట్టాలు దాటుతున్న పార్వతీపురం మునిసిపల్ బెలగాం బూరాడవీధికి చెందిన తెంటు భరత్ (31) ను పార్వతీపురం నుండి బొబ్బిలి వైపు వెళ్తున్న గూడ్స్ రైలు ఢీ కొట్టింది. ఈసంఘటనలో భరత్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. పార్వతీపురం రైల్వే పోలీసు హెడ్ కానిస్టేబుల్ రత్న కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, తల్లితండ్రులు వున్నారు.

రామోజీరావు మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన మండల టీడీపీ నేతలు

విశాలాంధ్ర-సీతానగరం : నిరంతర కృషీవలుడు ఈనాడు, ఈటీవీ, ఈటీవీ-2 వ్యవస్థాపకులు స్వర్గీయ చెరుకూరి రామోజీరావుమృతి పత్రికారంగానికి తీరనిలోటని మండల టీడీపీ నేతలు తెలిపారు.రామోజీరావు మృతిపట్ల సాల హరిగోపాల్ ఇంటివద్ద సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపంను వ్యక్తంచేసి రెండు నిమిషాల పాటు మౌనంనుపాటించారు. తెలుగు రాష్ట్రాలనే కాకుండా, భారతదేశంలోనే ఈనాడుకు ప్రత్యేకతను ఏర్పాటు చేసిన మహా మనిషి రామోజీరావని వారు కొనియాడారు. మార్గదర్శి, ఈనాడు, అన్నదాత, ఈటీవీ, ఈటీవీ-2 ,రామోజీ ఫిలింసిటీ తదితర సంస్థలను ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని సక్రమంగా అందరికీ ఉపయోగపడేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పత్రికా రంగంలో, వ్యవసాయ రంగంలో, విద్యారంగంలో, రాజకీయరంగంలో, ఆర్థిక రంగంలో, వ్యాపారరంగంలో సినీపరిశ్రమలో తనదైన శైలిలో మార్పులను చేసిన ఘనత రామోజీరావుకే దక్కుతుందని తెలిపారు. అన్నదాత పేరిట ఏర్పాటుచేసిన కార్యక్రమం ద్వారా రైతులకు వ్యవసాయంపట్ల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియజేయడంలో రామోజీరావు కృషి ఎన్నటికీ మరువలేని దన్నారు. నేటి సమాజంలో ప్రతీ ఒక్కరు ఈనాడునుచదివేల తీర్చిదిద్దిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు.ప్రజలను రాజకీయ చైతన్యం, సామాజిక చైతన్యం చేయడంలో కూడా ఈనాడు అధినేత రామోజీరావు ఎడిటోరియల్స్ లేనని తెలిపారు. ఐదేళ్ల క్రితం ఈనాడు కార్టునిస్ట్ శ్రీధర్ వేసిన కార్టూన్ పరిశీలిస్తే రాజకీయ నాయకులకు పోలీసులు రక్షణగా ఉంటే, ప్రజలకు రక్షణగా రామోజీరావు ఉన్నట్లు చెప్పవచ్చున్నారు. రాజకీయాలకు అతీతంగా, పత్రికలకు అతీతంగా రామోజీరావును ఆదర్శవంతంగా చెప్పవచ్చున్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు, టీడీపినేతలు సాల హరి, ధామినేని భానుప్రసాద్, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, తెంటు వెంకటప్పలనాయుడు, ఉప-సర్పంచ్ కంకణాలపల్లి అరవింద్,తేలు శేఖర్,సర్పంచులు బలగ శ్రీనివాసరావు, తెంటు రామారావు, గొట్టాపు అప్పారావు, తేరేజమ్మ,వాకాడ అప్పమ్మ,నాయకులు బోగి శంకర్రావు, కొట్నాన రామకృష్ణనాయుడు, ఏగిరెడ్డి భాస్కరరావు, బొమ్మినాయిని లక్ష్మణరావు, వాకాడ పారినాయుడు, సబ్బాన జగన్నాథం,సింహాచలం, జక్కుపకీరు నాయుడు, తాన్నసత్యనారాయణ , మీసాల వెంకటరమణ, ప్రసాద్,సురేష్, బోను శ్రీనివాసరావు,శ్రీరాములునాయుడు, కంటు సూరి, ఇజ్జాడ రాంబాబుతదితరులు పాల్గొన్నారు.

అపరిస్కృత రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం

విశాలాంధ్ర - చింతపల్లి : గడచిన కొన్నేళ్లుగా అపరిస్కృతంగా ఉన్న రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గ్రామంలోని రామాలయం పురవీధులలో నిర్మించిన సిమెంటు రహదారులలో ఒకచోట ఇబ్బందికర పరిస్థితులు తలెత్తి ఆ సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడంతో స్పందించిన స్థానిక సర్పంచ్ దురియ పుష్పలత ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు ఆదివారం ఆ సమస్య పరిష్కారానికి నోచుకుంది. దీంతో ఆ ప్రాంతీయులు ఆనందం వ్యక్తం చేశారు.

రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం

253 మందికి వైద్య సేవలు

విశాలాంధ్ర-రంపచోడవరం : గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రీ వారి అధ్వర్యంలో ఆదివారం రంపచోడవరం శివారు శివారు సిరిగిందల పాడులో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరానికి నలు మూలల నుంచి అసంఖ్యకంగా రోగులు వచ్చి వైద్య సేవలు పొందినట్టు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిభిరంలో రామకృష్ణామిషన్ మేనేజర్ స్వామీ రఘువీరనంద మహరాజ్, ఆఫీస్ ఇంఛార్జి స్వామీ వేదవిద్యానంధ మహారాజ్ మెడికల్ క్యాంపులో పాల్గొని మెడికల్ క్యాంపు సేవలను పరిశీలించారు. డాక్టర్ గోలి వెంకట రామారావు డా.కస్తూరి సుబ్రమణ్యం డా. శ్రీకృష్ణపాతూరి డా.టి.వి.సుబ్బారావు డా.రాయుడు శ్రీనివాస్ డా.ఎస్. సంపత్ కుమార్ మరియు జి.యస్.ఎల్.డాక్టర్స్ పాల్గొని వైద్య సేవలు అందించారన్నారు. అవసరం అయిన వారికి 75మందికి రక్తపరీక్షలు, 11.మందికి థైరాయిడ్ పరీక్షలు 10మందికి ఇ.సి.జి.లు, 20మందికి ఎక్స్‌రేలు, 09గురికి ఫిజియథెరపీలు చేసినట్లు స్వామీజి తెలిపారు . మరియు వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించి 65మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరము అయిన వారికి 30మందికి కళ్లజోళ్లు ముగ్గురిని కంటి ఆపరేషన్లు నిమిత్తం వెమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి కి తరలించారు .రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, స్వామీజీ చెప్పినారు. ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్స్ ఎల్. జి.బి.భగిరథరాజు, ఉదయ్ కిరణ్, మంగిరెడ్డి, వి.వెంకట సూర్యచంద్రం వెంకటలక్ష్మీరాజు, జయకుమార్, ఆదిత్య, రామనరైన్, సిబ్బంది పాల్గొన్నారు, రోగులకు, సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.

కోయ పూర్భంతోనే సంస్కృతి సాంప్రదాయాలు, హక్కులు కాపాడబడతాయి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేష్

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు సంతపాకల గ్రౌండ్‌లో కోయ పూర్భం మొదటి సదస్సును నిర్వహించడం జరిగింది. ఆదివాసీ సంక్షేమ పరిసత్, కోయ, గోండి ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 5వ షెడ్యూల్ ప్రాంతాలలోని గ్రామాలలో పూజార్లు, ఏపార్లు, పిన పెద్దలు నాయకత్వంలోనే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం వస్తుందని ఆదివాసులకు నమ్మకం ఉందని దేశానికి కూడా ఆదివాసీ గ్రామాలు పట్టుకొమ్మలని వీటి ద్వారానే సమాజం సమతా స్థితిలో ఉంటుందని ఏజన్సీ ఏరియాలో పూజార్లకు, ఏపార్లకు గౌరవ వేతనాన్ని రూ. 5వేలు దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి గానీ, గిరిజన సంక్షేమ శాఖ నుండి ఇవ్వాలని అన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజన సాంస్కృతి సంప్రదాయాలను కాపాడే పూజార్లకు, ఏపార్లకు ప్రత్యేక భవనాన్ని కేటాయించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేష్ కోరారు. నిరుద్యోగులకు ఏజన్సీలో ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం తేవాలని, ముంపు మండలాలు అన్నింటిని కలిపి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిసత్, కోయ, గోండి ధర్మ పరిరక్షణ సమితి కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. సంవత్సరానికి మూడు సార్లు డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించుకోవాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల నుండి పూజార్లు తుర్రం రాజయ్య, ఉయిక రాజులు, దుమ్మిరి బ్రహ్మయ్య, కలుముల కన్నయ్య, కౌలురి రాజులు, ఊకే బాబు, పులి వీరయ్య, సున్నం కన్నయ్య, గొంది శ్రీను, కౌలూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 'చేయూత'

ప్రతినెల ఒక్కో కుటుంబానికి రూ.1000 'చేయూత వారియర్స్ ట్రస్ట్' అందజేత

విశాలాంధ్ర-చింతపల్లి : మండల కేంద్రంలోని సాయి నగర్, అంబేద్కర్ కాలనీకి చెందిన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన ఇరువురికి చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల పెన్షన్ మాదిరి అందిస్తున్న వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం జూన్ నెలకు సంబంధించి ఆదివారం అందజేయడం జరిగిందని చేయూత వారియర్స్ ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ కుటుంబ పోషణ భారమై అల్లాడుతున్న సాయి నగర్ వీధికి చెందిన కిల్లో చంద్రమోహన్ నాయుడు, అదే క్రమంలో అంబేద్కర్ కాలనీకి చెందిన మరొకరికి ప్రతినెల 1000 రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈరోజు తమ ట్రస్ట్ సభ్యులతో కలిసి ఆ రెండు కుటుంబాలకు వెయ్యి రూపాయల చొప్పున అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఈరెల్లి రాజేష్, ఇమ్మంది మోదగిరి, సాగిన జగన్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతిపట్ల సంతాపం

విశాలాంధ్ర-పార్వతీపురం : భారత దేశ మీడియా రంగంలో అగ్రగణ్యులు, ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు మృతి పట్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడెమీ చైర్మన్ అదపాక సత్యా రావు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మీడియా రంగాన్ని సరికొత్త ధోరణుల్లో ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిన రామోజీరావు మరణం దేశం లోని మీడియా రంగానికి, ప్రత్యేకంగా ఈనాడు గ్రూప్ సంస్థలకు తీరనిలోటని సత్యా రావు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్. కిరణ్ కుమార రెడ్డి ఉన్న సమయంలో ముఖ్యమంత్రి మీడియా కార్యదర్శి గా పని చేస్తున్నప్పుడు, వారు నగరంలో లేనందున, వారి తరుపున రామోజీరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయవలసిందిగా తనను పురమయించారని, రామోజీ ఫిల్మ్ సిటీ కి వెళ్లి, శుభాకాంక్షలు తెలియజేసిన సందర్భంగా రామోజీరావు ఎంతో ఆప్యాయంగా పలుకరించి, వ్యక్తిగత కుశల ప్రశ్నలు వేయడాన్ని సత్యారావు గుర్తు చేసుకున్నారు.రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సత్యా రావు ప్రకటించారు.

ఈనాడు, ఈటీవీ అధినేత రామోజీరావు మృతి తీరనిలోటని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో 'ఈనాడు' సంస్థలు అధినేత స్వర్గీయ రామోజీరావు మృతికి సంతాపం తెలిపారు. ఆయన సేవలను కొనియాడారు.

కుమారుని జ్ఞాపకార్థం రోగులకు రొట్టెలు, పాలు పంపిణీ

విశాలాంధ్ర-చింతపల్లి : కుమారుడు మరణించి ఏడాది పూర్తి అయినప్పటికీ ఆ కుమారుని జ్ఞాపకాలను మరువలేని ఆ తండ్రి కీర్తిశేషుడైన తన కుమారుడు చింతర్ల రవి కిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక వైద్యులు లక్ష్మీకాంత్, జానకి ల ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని రోగులకు పాలు, రొట్టె, పండ్లు అందజేశారు. విశ్రాంత పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అయిన చింతర్ల రాజేంద్రప్రసాద్ తన కుమారుడు రవి కిరణ్ జ్ఞాపకార్థం రవి కిరణ్ 41వ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీర్తి శేషులు చింతర్ల రవి కిరణ్ 1984లో జన్మించి 2023 లో మరణించాడని, ఆయన మరణించి ఈ ఏడాది మార్చి 23 నాటికి ఏడాది పూర్తి అయిందని, రవి కిరణ్ మరణించినా, నేటికీ 40 సంవత్సరాలు పూర్తి చేసుకుని 41 వ జన్మదినం కావడంతో ఆయన జ్ఞాపకాలు మరువలేని తాను కుమారుని జ్ఞాపకార్థం ఆసుపత్రిలోని రోగులకు పాలు, రొట్టే, పండ్లు అందజేయడం ద్వారా ఊరట చెందుతున్నానన్నారు. ఏ తల్లిదండ్రుల కైనా పుత్ర శోకం ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పై కుడుములు సత్యనారాయణ, చింతర్ల భువన్ ప్రసాద్, స్టాఫ్ నర్స్ వసంత పాల్గొన్నారు.

మీడియా మొఘల్ రామోజీరావుకి పాచిపెంట ప్రెస్‌క్లబ్ ఘన నివాళి

విశాలాంధ్ర-పాచిపెంట : మీడియా మొఘల్ రామోజీరావు కు పాచి పెంట ప్రెస్ క్లబ్ ఆదివారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఘన నివాళి అర్పించారు. ఈనాడు ఈటీవీ గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణం పత్రిక రంగానికి తీరని లోటని ప్రెస్ క్లబ్ అభిప్రాయపడింది. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అంచెలంచెలగా ఎదిగి ఎంతో మంది యువకులను జర్నలిస్టులుగా తీర్చి దిద్ది వేలాదిమందికి జీవనోపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి రామోజీరావని అభిప్రాయపడ్డారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా నిజాలని నిక్కచ్చిగా ప్రజల ముందు కు పత్రికల ద్వారా తెలియజేసిన గొప్ప వ్యక్తినీ మీడియా మొఘల్ రామోజీరావు అని అన్నారు. మానవాళిలో ఎన్నో పత్రికలు వెలిసిన ఈనాడుకు పత్రికకు ఉన్న ప్రత్యేకత వేరని అన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్న అవినీతి ని తన కలం జూలు విదిల్చి అక్షర రూపంలో ప్రజల ముందుకు తీసుకువచ్చిన ఘనత ఆయనదేనని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి మరణం పత్రిక రంగానికి తీరని లోటని అన్నారు. రామోజీరావు చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పాచిపంట ప్రెస్ క్లబ్ విలేకరులు పాల్గొన్నారు.

మా స్కూల్‌లో చేరండంటూ ఉపాధ్యాయుల ప్రచారం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు తమ పాఠశాలలో జాయిన్ అవ్వాలంటూ రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం, అమినాబాద్ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్నగూడెం ఉపాధ్యాయులు బోడారపు కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని ఉచితంగా సమకూరుస్తుందని, చక్కని వసతి కల్పిస్తుందని, అలాగే డిజిటల్ విద్య విధానంలో బోధన సాగుతుంది, పిల్లలకు ఉపాధ్యాయులు 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే ఎస్సి, బిసి ఓసి విద్యార్థులకు ప్రవేశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు అమినాబాద్ ఉపాధ్యాయురాలు బోడారపు విజయకుమారి పాల్గొన్నారు.

ఘనంగా సుదర్శన హోమాలు

పాల్గొన్న పలుప్రాంతాలకు చెందిన భక్తులు

విశాలాంధ్ర-గరుగుబిల్లి : మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హెూమములు కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హెూమములు జరిపించుకున్నారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హెూమములు కార్యక్ర మంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త, అసంఖ్యా క దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్‌విఎల్ఎస్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో రుత్వికులు సత్తె నరసింహాచార్యులు సుదర్శన హెూమంలు కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హోమం కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదాన్ని అందజేశారు.

వెలుగు ఏపిఎమ్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-దేవీపట్నం : కక్షపూరితంగా నలుగురు వెలుగు సిబ్బంది ని ఇబ్బందులకు గురి చేస్తున్న దేవీపట్నం మండల సమాఖ్య ఏపిఎమ్ సూరమ్మ పై తక్షణం చర్యలు చేపట్టాలని ఆదివాసీ జెఏసి భారత ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో కోరారు. వెలుగులో ఎమ్ఎస్‌సిసిలుగా పనిచేస్తున్న నలుగురు సిబ్బందిపై గత ప్రభుత్వ వైసీపీ నాయకుల అండతో మార్చి నెలలో విధులు నుంచి సరెండర్ చేశారని తదనంతరం ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తిరిగి విధుల్లో తీసుకోవాల్సిందిగా రెండు సార్లు ఆదేశాలు ఇచ్చినా వైసీపీ నాయకుల అండతో అధికారుల ఆదేశాలను భేఖాతరు చేశారన్నారు. సామాజికంగా వెనుకబడిన కులాలైన వీరి జీవితాలతో ఏపిఎమ్ చెలగాటమాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రతపై వారు హైకోర్టును సైతం ఆశ్రయించటం జరిగిందని అయినా నాయకులు అండతో కోర్టు ఉత్తర్వులు ఉన్నతాధికారుల అదేశాలను బీఖాతరు చేస్తున్న ఏపిఎమ్ సూరమ్మపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా షెడ్యూల్ ప్రాంతంలో ఒక గిరిజనేతర మహిళను చెక్ పవర్ లీడర్‌గా పెట్టి ఆమె అండతో వెలుగు సిబ్బంది పై దౌర్జన్యం కు పాల్పడుతుందని రెండుసార్లు ఉన్నతాధికారుల ఉత్తర్వులతో విధుల్లో జాయిన్ అవ్వటానికి వెళితే మండల సమాఖ్య లీడర్ తో గెంటించిందని ఈమె పై తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

కూటమికి విజయోత్సవ అభినందనలు

ఎన్డీఏ విజయంపై ఆగంపాడులో సంబరాలు

విశాలాంధ్ర-జి.మాడుగుల : దేశం, రాష్ట్రంలో ఎన్డీఏ భాగస్వాములైన టీడీపి, జనసేన, బిజెపి విజయం సాధించిన సందర్భంగా 3వ సారి ప్రధాని పగ్గాలు చేపడుతున్న నరేంద్ర మోడీ ఆదివారం ప్రమాణస్వీకారాన్ని పురస్కరించుకొని భీరమ్ పంచాయితీ, ఆగంపాడు గ్రామంలో విజయోత్సవ అభినందన సంబరాలు జరుపు కున్నారు. స్థానిక టీడీపి నేతలు జి.చిన్న కృష్ణ చారి, పి.నీలకంఠచారి అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా నరేంద్రమోడీ, చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలభిషేకం చేసి, కేక్ ను కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎన్డీఏ భాగస్వామ్యంతో దేశంలో, రాష్ట్రంలో శ్రీరామరాజ్యం రాబోతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే హెట్రిక్ విజయంతో మరో మారు ఆదివారం ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేపట్టారని చెప్పారు. అలాగే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి, మంత్రి వర్గంలో ఏజెన్సీ లో సంక్షేమం తో పాటు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలకు పెద్ద పీట వేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ జి.బొంజచారి, తెదేపా నాయకులు గందేరి బాలాచారి, కిముదు కొండాచారి, కిముదు ఆచారమ్మ, గందేరి రాజేశ్వరరావు, జేఎస్ఎం ప్రతాప్, సరస్వతి, బిజెపి నాయకులు గందేరి లక్ష్మాచారి, సత్యనారాయణ, కిముదు మోహన్, జనసేన నాయకులు పార్వతమ్మ, గోవింద చారి, చిన్నబ్బాయి, వెంకటేశ్వరరావు, సింహాచలం, సాయి, నారాయణమ్మ లక్ష్మా చారి చిట్టాచారి, శివ తదితరులు పాల్గొన్నారు.

మోదకొండమ్మ జాతర చూసొద్దామా..!

విశాలాంధ్ర-పాడేరు : గిరిజనులకోసం మన్యంలో స్వయంభువుగా వెలసి... మన్యందేవతగా విరాజిల్లుతున్న శక్తిస్వరూపిణి మోదకొండమ్మ. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలు అందుకుంటున్న ఈ దేవికి ఏటా మే నెలలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించడం విశేషం. సంతోషాన్ని ప్రసాదించే మోదకొండమ్మను దర్శించుకునే భక్తులకు సకల శుభాలూ కలుగుతాయని ఓ నమ్మకం. ప్రకృతి అందాలకు ఆలవాలం పాడేరు మన్యం ప్రాంతం. దట్టమైన అరణ్యం, పారే సెలయేర్లూ, ఎత్తైన కొండ శిఖరాలూ, పచ్చని చెట్లూ... ఇలా వన సౌందర్యానికి ఉదాహరణగా నిలిచే పాడేరులో గిరిజనుల దేవతగా కొలువుదీరి పూజలు అందుకుంటోంది మోదకొండమ్మ. విశాఖపట్నానికి 120 కిలోమీటర్ల దూరంలోని పాడేరులో స్వయంభువుగా వెలసిన ఈ అమ్మవారు కోరిన కోర్కెలను తీర్చి సంతోషాన్ని ప్రసాదిస్తుందని

ప్రతీతి. ఈ మన్యం దేవతకు ఏటా మే నెలలో మూడు రోజులపాటు ప్రత్యేక జాతరను నిర్వహించి తమ శక్తికొలదీ మొక్కుల్ని చెల్లించుకుంటారు భక్తులు. రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ జాతరను రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తించడం విశేషం.

స్థలపురాణం : మోదం అంటే సంతోషం అని అర్థం. గిరుల్లో వెలసిన దేవత కాబట్టి కొండమ్మ అని పిలవడంతో అమ్మవారు మోదకొండమ్మగా పూజలు అందుకుంటోందని ప్రతీతి. ఒకప్పుడు ఒడిశాలోని కోరాపుట్ జిల్లా, నందపురం అనే ప్రాంతం కళింగ దేశంలో ఓ రాజ్యంగా ఉండేది. ఆ నందపురాన్ని రాణి మాకలశక్తి, ఆమె భర్త భైరవుడు పాలించేవారు. వీరికి ఏడుగురు కుమార్తెలు, ఒక కుమారుడు. ఆ సంతానంలో మొదటి అమ్మాయే మోదకొండమ్మ. చిన్నతనం నుంచీ తన మహిమల్ని చాటిన మోదకొండమ్మ మహిషాసురుణ్ణి సంహరించే క్రమంలో ఆదిపరాశక్తికి సహాయపడిందనీ పురాణాలు చెబుతున్నాయి. మోదకొండమ్మ మేనత్తకు ఏడుగురు కుమారులు ఉండేవారట. దేశిరాజులుగా పిలిచే ఆ ఏడుగురినీ మోదకొండమ్మ, ఆమె మిగిలిన చెల్లెళ్లు వివాహమాడారట. ఆ తరువాత మోదకొండమ్మ పాడేరులో పినవేనం అనే రాతి గుహ వద్ద స్వయంభువుగా కొలువుదీరిందనీ ఆమె చెల్లెళ్లు పలు ప్రాంతాల్లో వెలిశారనీ కథనం. కొన్నాళ్లక్రితం ఇక్కడ ఏటా ప్రత్యేక పూజాదికాలను నిర్వహించేవారట. అయితే.. ఓసారి ఆ పండగ పూర్తయ్యాక భక్తులంతా ఎవరిళ్లకు వాళ్లు వెళ్లిపోయారు. ఆ తరువాత మోదకొండమ్మ చెల్లెళ్లతో కలిసి విందు ఆరగిస్తున్న సమయంలో తన చెంబును మరిచి వెళ్లిన పూజారి దాన్ని తీసుకునేందుకు గుహ వద్దకు తిరుగు ప్రయాణ మయ్యాడట. దివ్యదృష్టితో ఆ విషయాన్ని తెలుసుకున్న మోదకొండమ్మ ఇకపైన తన వద్దకు ఇంతదూరం ఎవ్వరూ రావాల్సిన అవసరంలేదనీ... తాను విసిరే చెంబు భూమిపైన పడిన చోట తానుజన్మించినట్లుగా భావించాలనీ చెప్పిందట. చెంబుపడిన చోట అమ్మవారి పాదాలు కనిపించడంతో భక్తులు అక్కడే పూజలు చేసేవారు. అయితే ఘాట్రోడ్డు నిర్మాణానికి ముందు పాడేరు నుంచిఅమ్మవారు పాదాలు కనిపించిన చోటుకు దాదాపుఏడు కిలోమీటర్ల దూరం ఉండటంతో భక్తులు ఘటాలను మోసుకుంటూ వెళ్లడానికి ఇబ్బందిపడేవారట. ఆ సమయంలోనే తహసిల్దార్ దాసరిశర్మఅనే భక్తుడికి దేవి కలలో కనిపించి ఆలయాన్ని నిర్మించమని కోరడంతోపాడేరులోనే ఆలయం కట్టారని కథనం.ఈ ఆలయంలో ఏడాదిమొత్తం విశేష పూజలు జరిగినా... ఏడాదికోసారి మే నెలలో అంగరంగవైభవంగా నిర్వహించే జాతరను చూసేందుకు రెండుతెలుగు రాష్ట్రాలతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులూ వస్తారు. మొదటి రెండు రోజులూ స్థానిక సతకంపట్టు వద్ద అమ్మవారి ఘటాలను మేళతాళాలతో నిలబెట్టడంతో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజల్ని నిర్వహిస్తారు. సాయంత్రం మళ్లీ ఆ ఘటాలను పురవీధుల్లో ఊరేగిస్తారు. మూడో రోజున వేకువ జామునుంచే మొక్కులు

తీర్చుకునేందుకు భక్తులు ఆలయ ప్రాంగణానికి చేరుకుంటారు. ఊరేగింపులూ, విశేషమైన పూజలతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి.

ఎలా చేరుకోవచ్చు : ఈ ఆలయం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఉంటుంది. విశాఖపట్నం వరకూ విమానం లేదా రైల్లో చేరుకుంటే అక్కడినుంచీ లేదా చోడవరం నుంచీ ఆలయానికి చేరుకునేందుకు బస్సులూ, ప్రైవేటు వాహనాలూ అందుబాటులో ఉంటాయి.

కన్నవారింటికి వెళ్లిన మోదకొండమ్మ

రాష్ట్ర గిరిజన జాతర ప్రారంభం

విశాలాంధ్ర-పాడేరు : నవ్యాంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర గిరిజన జాతర అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను కలెక్టర్ ఎం.విజయసునీత, ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు, మాజీ ఎమ్మెల్యేలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, గిడ్డి ఈశ్వరి ప్రారంభించారు. నేటి నుంచి మూడు రోజులపాటు జరిగే పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ జాతర మోహోత్స వాల్లో భాగంగా ఆదివారం ఉదయం ప్రారంభ మయ్యాయి. శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మను అత్తింటివారినుంచి పుట్టింటికి తీసుకొనివచ్చి సతకంపట్టు వద్ద అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, పాదాలను ప్రతిష్టించడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవ విగ్రహాన్ని, అమ్మవారి పాదాలు, ఘట్టాలతో అమ్మవారి పుట్టిల్లు అయిన సతకంపట్లు వరకు బాజాబజంత్రీలు, డప్పు వాయిద్యాల నడుమ వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో అమ్మవారిని, పాదాలను, ఘట్టాలను ఎత్తుకొనేందుకు భారీగా భక్తులు పోటీపడ్డారు. సతకంపట్లు వద్ద మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాలను

తిరిగి మోదకొండమ్మ అమ్మవారి మంగళవారం సాయంత్రం చేర్చడంతో జాతర మహోత్స వాలు ముగుస్తాయి. అల్లూరి జిల్లా కలెక్టర్ విజయసునీత మొదటి అమ్మవారి ఘటం ఎత్తుకొని ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ పిఓ, ఏఎస్పీ, జిల్లా అధికారులు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. త్సవాలకు సుమారు 750 మంది పోలీసులతో బారి బందోబస్త్ నిర్వహిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

టీడీపి అధినేత చంద్రబాబు, శిరీష గెలుపునకు హర్షం తెలుపుతూ పాదయాత్ర

విశాలాంధ్ర-ఎటపాక : టీడీపి అధినేత చంద్రబాబు నాయుడు, రంపచోడవరం ఎమ్మెల్య శిరీష్ దేవి హర్శం వ్యక్తం చేస్తూ ఎటపాక మండలం నందిగామ నుండి స్థానిక నాయకులు దొండముడి రాంబాబు అధ్వర్యంలో పాదయాత్ర చేపట్టి భద్రాచలం రామాలయం వరకు చేరుకున్నారు. అనంతరం రామాలయంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు రాంబాబు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపి అధినేత చంద్రబాబు ఎన్నికల్లో గెలిచి రాష్ట్రానికి సిఎం కావాలని, మిరియాల శిరీష దేవి అత్యధిక మెజారిటితో గెలవాలని కోరామన్నారు. ఈ విజయంతో తన కోర్కె నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో బుయ్యన వంశీ, అరవ శ్రీనివాసరావు, వంశీ, మోదుగుబాబు, ముప్పాల భార్గవ్ పాల్గొన్నారు.

సీలేరులో భారీ వర్షం

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో ఆదివారం మధ్యాహ్నం భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ 2 గంటల ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం ప్రారంభమైంది. వర్షం కారణంగా విద్యుత్ సౌకర్యం నిలిచిపోయింది. ఆదివారం సీలేరు సంత కావడంతో సంతకు వచ్చే వ్యాపారులు, వినియోగదారులు పలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

యువకులు ఉత్సాహంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలి

సబ్ కలెక్టర్ దాత్రి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్రస్థాయిలో నిర్వహించబడుతున్న మోదకొండమ్మ ఉత్సవాలకు తరలివచ్చే భక్తులు సందర్శకులు యువకులు ఉత్సాహవంతులు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడుతున్న మెగా రక్తదాన శిబిరానికి వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సబ్ కలెక్టర్ దాత్రి రెడ్డి కోరారు. ఏజెన్సీలో రక్తపునిలువలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రాణాన్ని వారి కాపాడేందుకు దాతలు రక్తదానం చేసి ప్రాణదాన దాతలు కావాలని కోరారు. ప్రాణాపాయంలో ఉన్న రోగులకు బాధితులకు మీరిచ్చిన రక్తం వారి కుటుంబానికి వారి జీవితానికి అండగా నిలిచి ప్రాణదాతలు అవుతారని సూచించారు. అపోహలు వీడనాడి అనుమానాలు పడకుండా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా మాట్లాడుతూ యువకులు ఉత్సాహవంతులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ప్రాణాపాయంలో ఉన్న రోగులకు గర్భిణులకు రక్త నిలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని అన్ని శాఖల అధికారులు సహకరించి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రూప,రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు కమిటీ సభ్యులు జయలక్ష్మి, సూర్యారావు కోఆర్డినేటర్ లోహితస్ సిబ్బంది పాల్గొన్నారు.